తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శనివారం
9 మే 2026
పేజీలు : 08





# కొడంగల్ బంగారు తునకగా మారుద్దాం

## పేదలకు విద్య వైద్యం అందించడమే లక్ష్యం

**కృష్ణా జలాలను తప్పిస్తాం వలసలు నివారిస్తాం**

- నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతలకు ప్రాజెక్ట్ ఏడాదిలో పూర్తి చేస్తాం
- దేశానికి ఆదర్శంగా కొడంగల్ అభివృద్ధి
- ఎయిర్ పోర్ట్ నుంచి కొడంగల్ కు నేరుగా తారు రోడ్డు
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**వికారాబాద్ జిల్లా బ్యూరో/ కొడంగల్ మే 8 (జనం సాక్షి):**

**రాష్ట్రంలో ఎత్తయిన ప్రాంతం కొడంగల్ అని నీటి వనరులు లేక వలసలు పోయే వాళ్ళని ఇప్పుడు కృష్ణ జలాలను రప్పించి బంగారు తునకగా మారుస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం కొడంగల్ పట్టణంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ పునర్నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ వాకిట శ్రీహరి ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి మనోహర్ రెడ్డి సీఎం ఓ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాసరాజు దేవాలయ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్య హాజరయ్యారు. వికారాబాద్ జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.**

అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకొడంగలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం తెలంగాణతో పాటు కర్ణాటక, మహారాష్ట్రల కు కూడా పేదల తిరుపతి గా పేరుగాంచిందని అన్నారు. 2009 లో మొదటి సారి నేను మొదటి సారి కొడంగల్ ఎమ్మెల్యేగా గెలవడానికి ఎంతో మంది కార్యకర్తలు తమ చెమటను రక్తంగా మార్చి పని చేశారని గుర్తు చేశారు. కొడంగల్ శాసనసభ నియోజకవర్గం అంటే ఒకవైపు గుడి ..మరో వైపు గడి లాంటిదన్నారు. గుడి ,గడి ఏకమై కొడంగల్‌ను

లోపలి పేజీలో





# ప్రేమ - హత్య

- ప్రేమ వ్యవహారమే యావన్ అలియాస్ అఖిల్ హత్యకు కారణం
- హత్యకు ముందు వారం రోజుల పాటు కదలికలపై రెక్కీ
- యువతి కుటుంబ సభ్యులతో పాటు మొత్తం 8 మందిపై అనుమానం

మిగతా మెయిన్‌లో

నగరంలో కలకలం రేపిన బీటెక్ విద్యార్థి యావన్ అలియాస్ అఖిల్ (21) హత్య కేసులో ప్రేమ వ్యవహారమే ప్రధాన కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ విషయాన్ని సికింద్రాబాద్ జోన్ అదనపు డీసీపీ నర్సయ్య వెల్లడించారు. ఈ కేసులో ఇప్పటికే ఐదుగురు నిందితులను గుర్తించినట్లు, సాంకేతిక ఆధారాల ద్వారా వారిని గుర్తించి కొందరిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

## శంషాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో

# ఏసీబీ ఆకస్మిక తనిఖీలు



**శంషాబాద్,మే8(జనంసాక్షి) :** శంషాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం సాయం త్రం నుంచి అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గత కొన్ని రోజులుగా శంషాబాద్ ఎమ్మార్వో కార్యాలయంలో అవినీతి జరుగుతోందంటూ ఫిర్యాదులు అందడంతో ఈ తనిఖీలు చేపట్టినట్లు రంగారెడ్డి జిల్లా ఏసీబీ డీసీపీ ఆనంద్ తెలిపారు. శంషాబాద్ పరిసర ప్రాంతాల్లో భూముల విలువలు ఎకరానికి పదుల కోట్ల రూపాయలకు చేరడంతో భూ వ్యవహారాల్లో అక్రమాలు జరుగుతున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో అధికారులు కార్యాలయంలోని భూ రికార్డులు, ఫైళ్లు, రిజిస్టర్లు, కంప్యూటర్ డేటాను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎమ్మార్వో రవీందర్ దత్ వినియోగిస్తున్న వాహనాన్ని కూడా తనిఖీ చేశారు. ప్రాథమిక విచారణలో రెండు విషయాల్లో అవినీతి జరిగినట్లు వెల్లడైందని డీసీపీ ఆనంద్ పేర్కొన్నారు. ఆ రెండు అంశాలకు సంబంధించిన కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. పూర్తి స్థాయి విచారణ అనంతరం పూర్తి వివరాలను వెల్లడిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఏసీబీ అధికారుల తనిఖీలు రాత్రి వరకు కొనసాగినట్లు సమాచారం.

# మోదీ సభ విజయవంతానికి రామంతాపూర్‌లో బీజేపీ విస్తృత ప్రచారం



**ఉప్పల్, మే 8 (జనం సాక్షి):** మే 10, 2026న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ రామంతాపూర్ ఏరియాలో బీజేపీ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో "దేశం కోసం మోదీ -- మోదీ కోసం మనం" అనే నినాదంతో చిన్న చెరువు పరిసరాలు, పలు కాలనీలు, పార్కులు మరియు ప్రధాన రహదారుల వద్ద ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తూ సభకు ఆహ్వానిస్తున్నారు. ఈ సందర్భంగా నాయకులు స్థానిక ప్రజలతో సమావేశమై కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందంటున్న బీజేపీ నాయకులు ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, ప్రధానమంత్రి మోదీ మూడోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత తెలంగాణకు వస్తున్న తొలి పర్యటన కావడంతో ఈ సభకు ప్రత్యేక ప్రాధాన్యత ఏర్పడిందని చెబుతున్నారు. తెలంగాణ ప్రజలు పెద్ద ఎత్తున సభకు తరలివచ్చి చారిత్రాత్మక విజయంగా నిలపాలని పిలుపునిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తోందని, రాష్ట్రంలో రహదారులు, రైల్వేలు, పారిశ్రామిక రంగం, మౌలిక వసతుల అభివృద్ధికి అనేక కీలక నిర్ణయాలు తీసుకుంటోందని పేర్కొంటున్నారు. 8,000 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు సభ సందర్భంగా సుమారు □8,000 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులు, ప్రాజెక్టులకు ప్రధానమంత్రి శంకుస్థాపనలు చేయనున్నారని నాయకులు వెల్లడిస్తున్నారు. కేంద్ర నిధులతో తెలంగాణలో చేపడుతున్న ప్రాజెక్టులు రాష్ట్ర భవిష్యత్తుకు దోహదపడతాయని, యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెబుతున్నారు. అభివృద్ధి రాజకీయాల ద్వారానే దేశం ముందుకు సాగుతుందని, మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచస్థాయిలో మరింత బలపడుతోందని అభిప్రాయపడుతున్నారు. భారీగా తరలిరావాలని విజ్ఞప్తి ఈ భారీ బహిరంగ సభకు యువత, మహిళలు, రైతులు, కార్మికులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని బీజేపీ నాయకులు కోరుతున్నారు. దేశాభివృద్ధి కోసం మోదీ నాయకత్వాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందంటున్నారు. తెలంగాణ ప్రజలు ప్రస్తుతం బీజేపీ వైపు ఆశగా చూస్తున్నారని, రానున్న రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో బీజేపీ కీలక శక్తిగా ఎదుగుతుందని, తెలంగాణ గడ్డపై కాషాయ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు. పలువురు నాయకుల పాల్గొన్నారు ఈ ప్రచార కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు తాళ్ల బాలకృష్ణ గౌడ్, వెంపటి శ్రీనివాస్, కొంపల్లి ఉపేందర్, మామిళ్ళ నందకిషోర్ యాదవ్, శాగా రవి, దర్శనాల సుధాకర్, ఉపేందర్ యాదవ్, వేముల వెంకట్ రెడ్డి, బొడ్డుపల్లి లింగం తదితరులు పాల్గొంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలను కోరుతున్నారు.

## ఉప్పల్ స్టేడియం వద్ద ఉద్రిక్తత



**ఉప్పల్ మే 08 ( జనం సాక్షి ):** రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియం వద్ద జరిగిన ఐపీఎల్ మ్యాచ్ సందర్భంగా చిన్న వివాదం పెద్ద చర్చకు దారితీసింది. మ్యాచ్ చూసేందుకు భారీగా అభిమానులు తరలివచ్చిన నేపథ్యంలో స్టేడియం ప్రవేశ ద్వారాల వద్ద క్యూలైన్లు ఏర్పడ్డాయి. ఈ క్రమంలో క్యూలో రావాలని సూచించిన లేడీ బౌన్సర్‌కు, గౌతమ్ అనే ప్రేక్షకుడికి మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నట్లు సమాచారం. సాక్షుల కథనం ప్రకారం, క్యూలో నిలబడాలని బౌన్సర్ సూచించగా గౌతమ్ ఆ విషయంపై అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. అనంతరం ఇరువురి మధ్య మాటామాటా పెరిగి ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఈ సమయంలో గౌతమ్ వీడియో తీయడానికి ప్రయత్నించాడని, తన ఫోన్‌ను లాక్కున్నారని అతను ఆరోపించగా, మరోవైపు విధుల్లో ఆటంకం కలిగిస్తూ వీడియోలు తీశాడని బౌన్సర్ ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఈ ఘటనపై ఇరువురు పరస్పరం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ మరియు అక్కడి సిబ్బంది వివరాలను సేకరిస్తున్నారు. మ్యాచ్ సందర్భంగా భద్రతా ఏర్పాట్ల మధ్య చోటుచేసుకున్న ఈ సంఘటన ప్రస్తుతం సోషల్ మీడియాలో కూడా చర్చనీయాంశంగా మారింది.

## మణికొండలో కాంగ్రెస్ నాయకుడు శ్రవణ్ కుమార్ నూతన కార్యాలయం ప్రారంభం



**రాజేంద్రనగర్,మే8(జనంసాక్షి)** శ్రవణ్ కుమార్ ప్రారంభించిన నూతన కార్యాలయం కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి దోహదపడుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ. ప్రకాశ్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే చేతుల మీదుగా మణికొండ కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రవణ్ కుమార్ నూతన కార్యాలయం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్యాలయాన్ని ప్రారంభించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్, మాజీ ఫ్లోర్ లీడర్ కే. రామకృష్ణ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేశ్, మణికొండ మాజీ సర్పంచ్ యాలాల నరేష్, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బుద్దోలు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టీ. ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ, శ్రవణ్ కుమార్ ప్రారంభించిన నూతన కార్యాలయం కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి దోహదపడాలని ఆకాంక్షించారు. ప్రజలకు మరింత చేరువై సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ రాజకీయంగా మరింత ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నార్సింగ్ ఏఎంసీ డైరెక్టర్లు ఏర్పుల కుమార్, లక్ష్మీ శ్రీ, నేత మహమ్మద్ బషీర్, కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రవణ్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## తలసిమియా డే ర్యాలీలో డాక్టర్ నవనీత



బంట్వారం మే 8 (జనం సాక్షి) ఈ సందర్భంగా డాక్టర్ నవనీత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలి అని డాక్టర్ కోరారు ఏఎన్ఎంలు అమృతమ్మ శ్యామల ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు గ్రామస్తులు వార్డు మెంబర్ ర్యాలీతో సిబ్బంది పాల్గొన్నారు తదితరులు ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగపర్చుకోవాలని డాక్టర్ నవనీత అందరినీ కోరారు ప్రాంతమంతా తలసిమా తెస్తులు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా చేయబడును ర్యాలీ అనంతరం ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## చిలుకానగర్ ఆర్ఎస్ఐ మృతి కేసులో వేగవంతమైన దర్యాప్తు
# నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**ఉప్పల్ మే 08 ( జనం సాక్షి ):** చిలుక నగర్ పరిధిలో ఇటీవల చోటుచేసుకున్న ఆర్ఎస్ఐ (రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్/కానిస్టేబుల్) మృతి ఘటన తీవ్ర విషాదాన్ని కలిగించింది. విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసే పోలీసు సిబ్బందికి చెందిన ఈ ఘటన వెలుగులోకి రావడంతో పోలీసు శాఖ అప్రమత్తమై వెంటనే ప్రత్యేక దర్యాప్తు ప్రారంభించింది. సంఘటనపై అన్ని కోణాల్లో విచారణ చేపట్టిన పోలీసులు తక్కువ సమయంలోనే కేసును ఛేదించి నిందితులను అదుపులోకి తీసుకోవడం విశేషంగా నిలిచింది. ఘటన జరిగిన వెంటనే స్థానిక పోలీసులు, క్లూస్ టీమ్ మరియు ఇతర ప్రత్యేక బృందాలు సంఘటన స్థలాన్ని పరిశీలించాయి. పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజ్‌ను సేకరించి అనుమానితుల కదలికలను గుర్తించిన అధికారులు సాంకేతిక ఆధారాలతో పాటు స్థానిక సమాచారం ఆధారంగా దర్యాప్తును వేగవంతం చేశారు. అనుమానితుల ఫోన్ కాల్ డేటా, ప్రయాణ వివరాలు, సన్నిహితుల సమాచారాన్ని విశ్లేషించిన తర్వాత పోలీసులు కీలక ఆధారాలు సేకరించినట్లు తెలిసింది. దర్యాప్తులో లభించిన ఆధారాల ప్రకారం నిందితులను గుర్తించిన పోలీసులు ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించి వారిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని విచారించగా ఘటనకు సంబంధించిన పలు విషయాలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. అయితే కేసు దర్యాప్తు కొనసాగుతున్నందున పూర్తి వివరాలను అధికారులు త్వరలో అధికారికంగా వెల్లడించే అవకాశం ఉంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పోలీసు శాఖకు చెందిన వ్యక్తి మృతి చెందడం పట్ల సహచర సిబ్బంది, స్థానిక ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు కేసును త్వరితగతిన ఛేదించి నిందితులను అరెస్ట్ చేయడంపై పోలీసుల పనితీరును పలువురు అభినందిస్తున్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు కట్టుదిట్టంగా వ్యవహరిస్తున్నారని, నేరస్తులపై కఠిన చర్యలు కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు.

## శంకర్‌పల్లి సహకార సంఘం చైర్మన్‌గా
# బద్ధం శశిధర్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ



శంకర్ పల్లి, మే7(జనం సాక్షి) తెలంగాణ హైకోర్టు తీర్పు ప్రకారం పాత పాలకవర్గాల కు ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. జిల్లా జాయింట్ రిజిస్టర్ ఆదేశాల మేరకు శంకరపల్లి సహకార సంఘం చైర్మన్ గా బద్దం శశిధర్ రెడ్డి వైస్ చైర్మన్ గా సంజీవరెడ్డి మరియు సభ్యులు గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. కాగా ఇటీవల ప్రభుత్వం సహకార సంఘాల పాలకవర్గాల పదవులను రద్దు చేస్తూ సహకార సంఘాల అధికారులకు పర్సని ఇంచార్జిలుగా బాధ్యతలు అప్పగించారు. కొందరు కోర్టుకు వెళ్లడంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పు ఇస్తూ తిరిగి పాత వారికే బాధ్యతలు అప్పగించాలని కోర్టు ఇచ్చిన సూచన మేరకు జిల్లా జాయింట్ రిజిస్టర్ సహకార సంఘాలకు ఆదేశాలు జారీ చేశారు. భాగంగా ఆయన గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి మాట్లాడుతూ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు మరింత సేవలు చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. పాలకవర్గ సభ్యులకు శంకర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి,మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు వాసుదేవ్ కన్నా, మాజీ సర్పంచ్ శ్రీధర్, బీసీ నాయకులు శ్రీనివాస్ గౌడ్,మాజీ కౌన్సిలర్లు శ్రీనాథ్ గౌడ్ మరియు రైతు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులను నిండా ముంచారు

**అంబర్పేట్ మే 8(జనం సాక్షి)** యునైటెడ్ కింగ్ డమ్స్ లో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికి 35.50 లక్షల రూపాయలు మోసం చేసిన ఇద్దరు నిందితులను అంబర్పేట్ పోలీస్ లు అరెస్టు చేశారు. పోలీస్ వివరాల ప్రకారం కొడాలి సాయి అలియాస్ కార్తీక్ 28 సంవత్సరాలు మరియు కొడాలి రవికుమార్ 65 సంవత్సరాలు అబ్దుల్లా పూర్ మెట్, వీరిద్దరూ నిరుద్యోగుల నుండి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసేవారు. ప్రధాన నిందితుడు కొడాలి సాయి అలియాస్ కార్తీక్ తనకు తాను ఆర్మీ మేజర్ గా పరిచయం చేసుకొని యూకే లో ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి బాధితుడు అనుమకొండ చంద్రశేఖర్ ను నమ్మించి దశలవారీగా ఫోన్ పే ద్వారా డబ్బులు వసూలు చేశాడు. అనంతరం ఉద్యోగం, వీసా ,టికెట్లు ఇవ్వకుండా కాలయాపన చేశాడు తను మోస పోయానని గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసుల దర్యాప్తులో నిందితుడు వివిధ శాఖల నుంచి తనకు మంచి సంబంధాలు ఉన్నాయని నమ్మబలికి ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేశానని ఒప్పుకున్నారు. నిందితుల నుండి సెల్ ఫోన్లు సిమ్ములు స్వాధీనం చేసుకుని న్యాయస్థానం ముందు హాజరు పరిచారు. తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. వీరిద్దరూ తండ్రి కొడుకులు కావడం విశేషం.

# హబ్సిగూడలో నేషనల్ సైన్స్ సెంటర్ పనుల పరిశీలన

## కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి, ఎంపీ ఈటెల రాజేందర్ సందర్శన



**ఉప్పల్ మే 08 ( జనం సాక్షి ):** హైదరాబాద్ నగరంలోని హబ్సిగూడలో నిర్మాణంలో ఉన్న ప్రతిష్టాత్మక నేషనల్ సైన్స్ సెంటర్ పనులను కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సెంటర్‌లో జరుగుతున్న నిర్మాణ పనుల పురోగతిని అధికారులు వివరించగా, పనులను మరింత వేగవంతం చేసి నాణ్యతతో పూర్తి చేయాలని కేంద్ర మంత్రి సూచించారు. పరిశీలన అనంతరం మంత్రి మాట్లాడుతూ, నేషనల్ సైన్స్ సెంటర్ హైదరాబాద్ నగరానికి మరో ప్రత్యేక గుర్తింపును తీసుకురానుందని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, యువ శాస్త్రవేత్తలు, పరిశోధకులు మరియు సైన్స్‌పై ఆసక్తి ఉన్న యువతకు ఈ కేంద్రం ఎంతో ఉపయోగకరంగా మారుతుందని పేర్కొన్నారు. సైన్స్, టెక్నాలజీ రంగాల్లో కొత్త ఆవిష్కరణలకు ఇది వేదికగా నిలుస్తుందని, భవిష్యత్ తరాలకు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. హైదరాబాద్‌లో ఇప్పటికే అనేక జాతీయ స్థాయి పరిశోధనా సంస్థలు, డిఫెన్స్ మరియు టెక్నాలజీ సంస్థలు పనిచేస్తున్న నేపథ్యంలో, ఈ నేషనల్ సైన్స్ సెంటర్ కూడా వాటి సరసన నిలిచేలా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. విద్యార్థులకు ప్రాక్టికల్ లెర్నింగ్, సైన్స్ ఎగ్జిబిషన్స్, ఇన్నోవేషన్ ప్రదర్శనలు, ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించేలా సెంటర్‌ను రూపుదిద్దుతున్నట్లు తెలిపారు. సైన్స్ సెంటర్ పూర్తయిన తర్వాత తెలంగాణతో పాటు దక్షిణ భారత రాష్ట్రాల విద్యార్థులకు కూడా ఇది ప్రధాన ఆకర్షణగా మారే అవకాశం ఉందని అధికారులు అభిప్రాయపడ్డారు. చిన్నారుల్లో విజ్ఞానంపై ఆసక్తి పెంచేందుకు ప్రత్యేక గ్యాలరీలు, డిజిటల్ డిస్‌ప్లేలు, ఇంటరాక్టివ్ మోడల్స్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల నాణ్యత, భద్రతా ప్రమాణాలు, భవిష్యత్ సదుపాయాలపై అధికారులను మంత్రి ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే ఈ ప్రాజెక్టును పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమని అధికారులు తెలిపారు.

# ప్రతీ ఒక్కరూ సెల్ఫ్ ఏనుమేరేషన్ పూర్తి చేయాలి

## డిప్యూటీ కమీషనర్ శంకర్ పిలుపు



**ఖైరతాబాద్, మే 08 (జనం సాక్షి) :** సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ప్రభుత్వం చేపడుతు న్న స్వయం గణన ప్రక్రియలో ప్రతి కుటుంబం తప్ప నిసరిగా పాల్గొనాలని డిప్యూటీ కమీషనర్ శంకర్ కోరారు. జూబ్లీహిల్స్ సర్కిల్ పరిధిలోని ఎన్‌బీటీ నగర్ ప్రాంతంలో స్వయం సహాయక సంఘాల స భ్యుల ఆధ్వర్యంలో సెల్ఫ్ ఏనుమేరేషన్(స్వయం గణన) కార్యక్రమన్ని శుక్రవారం నిర్వహించారు. జనాభా గణన ప్రక్రియను సులభతరం చేయడంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన క ల్పిస్తూ, స్వయంగా తమ వివరాలను నమోదు చే సుకునే విధానాన్ని సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమీషనర్ శంకర్ మాట్లాడుతూ.. ముందుగానే తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకోవడం ద్వారా జనాభా లెక్కల ప్రక్రి య వేగవంతం కావడంతో పాటు అధికారులకు సు లభతరం అవుతుందని తెలిపారు. జూబ్లీహిల్స్ సర్కిల్ పరిధిలోని ప్రతి ఇంటి వారు సెల్ఫ్ ఏనుమే రేషన్ పూర్తి చేసి ప్రభుత్వానికి సహకరించాలని పిలుపునిచ్చారు.

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన



**బొంరాస్ పేట, మే 8 (జనం సాక్షి):** కొడంగల్ పట్టణంలో శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో దుద్యాల మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు లగచర్ల సురేష్ ను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి దుద్యాల పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం అక్కడి నుండి బొంరాస్ పేట పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని, ప్రభుత్వం తక్షణమే రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు తరలి వెళ్లిన మహిళలు, నాయకులు,కార్యకర్తలు



**బొంరాస్ పేట, మే 8 (జనం సాక్షి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ పట్టణంలో నిర్వహించిన బహిరంగ సభ కార్యక్రమానికి మండల పరిధిలోని అన్ని గ్రామాల నుండి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సులలో మహిళలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు ,అభిమానులు, బహిరంగ సభకు హాజరయ్యారు.

# పశువులకు వేసవికాలంలో నట్టల నివారణకు మందులు త్రాగించాలి

గ్రామ సర్పంచి ఎర్రోళ్ల కిష్టయ్య
ఎల్లకొండ వెటర్నటీ డాక్టర్ శ్రీ ప్రియ



**నవాబుపేట్ మే 8( జనం సాక్షి)** పజా పాలన ప్రగతి ప్రణాళిక 99 సందర్భంగా భాగంగానవాబ్ పేట్ మండలం లోని మాది రెడ్డి పల్లి గ్రామం లో పశువులకు వైద్య శిబిరం డాక్టర్ కే విశ్వనాథ్ ఆధ్వర్యంలో జరిగింది ఈ శిబిరం లో పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స చేసారు అలాగే లేగ దూడలకు నట్టల నివారణకు మందులు త్రాపించారు మరియు లేగ దూడలా ప్రదర్శన చేసారు మేలురకం ఆవులకు మినరల్ మిక్సర్ పంపిణి చేసారు 45 పశువుల కు చికిత్స చేసారు ఈ కార్యక్రమం లో సర్పంచ్ ఎర్రోల్లా కిస్టాయా, ఉపసర్పంచ్ మల్లా రెడ్డి, ఎల్లకొండ డాక్టర్ శ్రీ ప్రియా, మండల అగ్రికల్చర్ అధికారి జ్యోతి, ఏఈఓ, లోకేశ్వరి, జె వివో కనకరాణి సిబ్బంది శ్రీనివాస్ గౌడ్,బుచ్చయ్య అనంతయ్య గ్రామస్తులు పశువులకు కాపర్లు, రైతులు పాల్గొన్నారు.

# సెల్ఫ్ ఎన్యూమరేషన్‌లో ప్రతీ పౌరుడూ పాల్గొనాలి

## రాష్ట్ర డీజీపీ సీ.వీ.ఆనంద్



**ఖైరతాబాద్, మే 08 (జనం సాక్షి) :** నగరంలోని ప్రతి ఒక్కరూ సెల్ఫ్ ఎన్యూమరేషన్ ద్వారా వివరా లను నమోదు చేసుకొని, సులభమైన జనాభా గణ నకు ప్రభుత్వానికి సహకరించాలని డీజీపీ సీ.వీ. ఆనంద్ ఐపీఎస్ నగర ప్రజలకు సూచించారు. శుక్ర వారం డీజీపీ సీ.వీ.ఆనంద్ ఐపీఎస్ సెల్ఫ్ ఎన్యూ మరేషన్ ప్రశసన్ నగర్ లోని వారి ఇంట్లో పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ (డీసీ) యన్ శంకర్, ఎఎంసీ కైలాస్ చాంద్, టీఐ రాజ్ కుమార్, టెక్నికల్ పర్సన్ విజయ్ తదితరులు ఉన్నారు.

## జాతీయ సేవా రత్న అవార్డు గ్రహీత

# బాదావత్ రజిత నాయక్‌కు అభినందనలు

### సామాజిక సేవలకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్, జాతీయ పురస్కారం




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 8 (జనంసాక్షి):** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్--01కు చెందిన "ఆల్వేస్ హెల్ప్ ఫర్ అదర్స్ ఫౌండేషన్" తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు బాదావత్ రజిత నాయక్‌కు జాతీయ సేవా రత్న అవార్డు మరియు గౌరవ డాక్టరేట్ లభించడం పట్ల సీఐటీయూ కీసర మండల కమిటీ అభినందనలు తెలియజేసింది. సీఐటీయూ కీసర మండల కార్యదర్శి బంగారు నర్సింగరావు మాట్లాడుతూ, రజిత నాయక్ సామాజిక సేవా రంగంలో చేస్తున్న విశేష సేవలకు గుర్తింపుగా ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయడం అభినందనీయమన్నారు. అలాగే తిరుపతిలోని శ్రీపతి చారిటబుల్ ట్రస్ట్ వారు ఆమెకు "జాతీయ సేవా రత్న అవార్డు" అందజేయడం గర్వకారణమని పేర్కొన్నారు. నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ, పేద ఆడబిడ్డల వివాహాలకు తాళిబొట్లు పంపిణీ, రక్తదాన శిబిరాలు, బ్లడ్ డొనేషన్ క్యాంపులు నిర్వహించడం వంటి అనేక సేవా కార్యక్రమాలను ఆమె నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా బాదావత్ రజిత నాయక్ మాట్లాడుతూ, తనకు లభించిన ఈ అవార్డులు మరింత సేవా స్ఫూర్తిని కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మరింత చేరువవుతామని తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు ఆమె పేర్కొన్నారు.

## శంషాబాద్‌లో రూ.597.44 లక్షల సీసీ రోడ్ల పనులకు

# ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన



**శంషాబాద్,మే8(జనంసాక్షి)** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలోని శంషాబాద్ సర్కిల్-18లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. వార్డ్ నెంబర్-119 పరిధిలోని కొత్వాల్‌గూడలో సహస్ర శ్రీనివాస ఎన్‌క్లేవ్‌తో పాటు శంషాబాద్ డివిజన్ గండిగూడ, ఆటోనగర్ ప్రాంతాల్లో రూ.597.44 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే శ్రీ టి. ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కాలనీల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ రోడ్లు, డ్రైనేజీ, ఇతర సదుపాయాలను దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. సీసీ రోడ్ల నిర్మాణంతో స్థానికులకు రవాణా ఇబ్బందులు తగ్గి, ప్రయాణం సౌకర్యవంతంగా మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ జోనల్ కమిషనర్ కె. చంద్రకళ, ఎస్‌సీ కిష్టప్ప, జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ అధికారులు, స్థానిక నాయకులు ఆర్. గణేష్ గుప్తా, వెంకటేష్ గౌడ్, గోపాల్ యాదవ్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే అన్నిసాధ్యం

## పదవ తరగతి మండల టాపర్లకు తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్, ఘన సన్మానం




**పెద్దేముల్, మే 8( జనంసాక్షి):** విద్యతోనే అన్నీ సాధ్యం, ప్రతి విద్యార్థి లక్ష్యం పెద్దదిగా పెట్టుకోవాలని పెద్దేముల్ మండల తహసీల్దార్ శ్ వెంకటేశ్ ప్రసాద్ పిలుపునిచ్చారు.శుక్రవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం లో నిర్వహించిన కార్యక్రమంలో 2025-26 విద్యా సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో మండల స్థాయిలో ప్రథమ, స్కూల్ టాపర్లకు గా నిలిచిన విద్యార్థులను తహసీల్దార్ ఘనంగాసన్మానించారు. పెద్దేముల్ మండలంలోని మొత్తము 12 పాఠశాలల్లో భాగంగా అందులోని 9 గవర్నమెంట్ పాఠశాలలు ఉండగా ,మోడల్ స్కూల్ 1 కేజీబీవీ, పాఠశాలలో 1 మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల1రుగా టాపర్లకు మెమెంటో, శాలువా, అందజేసి అభినందించారు. పెద్దేముల్ మండల టాపర్ గా కడప ఫణీంద్ర,569, మంబాపూర్ మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల. నిహారిక 566, జడ్.పి.హెచ్.ఎస్ మారేపల్లి. రాధిక 547, మంబాపూర్.హరిణి 543, జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ స్కూల్ పెద్దేముల్. మధు కిరణ్ 519,జడ్.పి.హెచ్.ఎస్ ఇందూర్. నవనీత 515,జడ్.పి.హెచ్.ఎస్ తట్టేపల్లి.అర్చన 507, జడ్.పి.హెచ్.ఎస్ కందనెల్లి.బుష్రా కతుం 507 ఆడిచర్ల. విష్ణు సందేశ్ 502, టీజీఎంఎస్పెద్దేముల్. మీనాక్షి 459,జెడ్ పిహెచ్ఎస్ పెద్దేముల్.అమీర్ బేగం437, జడ్.పి.హెచ్.ఎస్ ఉర్దూ మీడియం ఇందూర్. అంజాత్ ఖాన్ 437,జడ్.పి.హెచ్.ఎస్ ఉర్దూ మీడియం ఇందూర్. ఈ సందర్భంగా ఆయన మండల తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్ మాట్లాడుతూ, కష్టపడి చదివితే గ్రామీణ విద్యార్థులు కూడా రాష్ట్ర స్థాయిలో రాణించవచ్చు.మీ విజయం వెనుక తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉంది అని కొనియాడారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మండలానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ప్రజా సేవలో ముందుండే తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్ తహసీల్దార్ వెంకటేశ్వర ప్రసాద్ విధి నిర్వహణతో పాటు మండలంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఇటీవల కందనెల్లి తండా నుండి పెద్దేముల్ వరకు ప్రధాన రహదారిపై ప్రమాదకరంగా ఏర్పడిన గుంతలను స్వయంగా మట్టితో పూడ్చి వాహనదారులకు ఉపశమనం కలిగించారు. అధికారుల కోసం ఎదురుచూడకుండా తానే చొరవ తీసుకోవడంతో స్థానికులు ఆయన సేవా నిరతిని అభినందిస్తున్నారు.పారిశుధ్య కార్మికులకు సత్కారం: గతంలో పెద్దేముల్ గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్య నిర్వహణలో విశేష సేవలందిస్తున్న కార్మికులను తహసీల్దార్ ప్రత్యేకంగా సన్మానించారు. "గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో మీ పాత్ర మరువలేనిది. మీరే నిజమైన స్వచ్ఛత సైనికులు" అంటూ ప్రతి ఒక్కరికీశాలువాతోసత్కరించారు. ఈకార్యక్రమంలోపాల్గొన్నవారు.ఎంపీడీఓ, తిరుమల స్వామి, ఎంఈఓ, నర్సింగ్ రావు.ఎంపీఓ రతన్ సింగ్ పెద్దేముల్ సర్పంచ్ డి వై చిన్న. నర్సిములు. ప్రధానోపాధ్యాయులు సునీత, అక్కమహాదేవి, శ్రీనివాస్, అంజయ్య, సాదియ, కేజీబీవీ ఎస్ఓ రాజేశ్వరి,పిఆర్,టియు మండల అధ్యక్షుడు పోలా నవీన్ కుమార్ మరియు విద్యార్థులు, విద్యార్థుల తల్లిద్రండులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అధికార పార్టీ నాయకుల సహకారంతో మండల స్థాయి అధికారుల ప్రోత్సాహంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పరుస్తా

### ఫుల్ మద్ది గ్రామ సర్పంచ్ శ్వేతా శివయ్య ముదిరాజ్



**మోమిన్‌పేట మే 08 (జనం సాక్షి)** కాంగ్రెస్ పార్టీ నాయకుల సహకారంతో మండల స్థాయి అధికారుల ప్రోత్సాహంతో దుర్గం చెరువు గ్రామాన్ని మండలంలోని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే విధంగా కృషి చేస్తానని ఫుల్ మద్ది గ్రామ సర్పంచ్ శ్వేతా శివయ్య ముదిరాజ్ పేర్కొన్నారు శుక్రవారం వారు మాట్లాడుతూ తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సహకారంతో గ్రామానికి మరిన్ని నిధులు తీసుకువచ్చి ప్రతి వాడవాడలో సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వీధిలైట్లు మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు శ్రీకారం చుట్టామని వారు తెలిపారు ప్రస్తుతం ఎన్ఆర్ఈజీఎస్ 20 లక్షలతో అంబేద్కర్ విగ్రహం నుండి హనుమాన్ దేవాలయం వద్ద ఉన్న భుజంగ రెడ్డి ఇంటి వరకు సిసి రోడ్డు పనులు పూర్తి చేశామన్నారు మిగతా ఆరు లక్షలు నిధులతో ఆరోగ్య ఉప కేంద్రం పూర్తి చేశామన్నారు. పూర్తి చేస్తానని వారు తెలిపారు పెండింగ్ పనులు ఆరు లక్షలు కేటాయించి. అంగన్వాడి భవనము పూర్తి చేశామన్నారు. 10 లక్షల రూపాయ లతో .డ్వాక్రా భవనము 10 లక్షలు వర్క్ షెడ్డు నిర్మాణ చేసేందుకు విధులు మంజూరు అయ్యాయని పనులు ప్రారంభించామని వారు తెలిపారు శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ నిధులు కేటాయిస్తే త్వరలో పనులు ప్రారంభిస్తామని ఫుల్ మద్ది గ్రామ సర్పంచ్ శ్వేతా శివయ్య ముదిరాజ్ లు తెలిపారు గ్రామ ఉపసర్పంచ్ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా మండల స్థాయి అధికారుల అందరి సహకారంతో ఫుల్ మద్ది గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తయారు చేసే విధంగా కృషి చేస్తున్నానని వారు తెలిపారు

## మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు కోసిగి సురేందర్ మేనల్లుడి వివాహానికి హాజరైన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**మోమిన్ పేట మే 08 ( జనం సాక్షి)** మోమిన్ పేట మండలం మేకవనంపల్లి .లోని జే కే ఆర్ ఫంక్షన్ హాల్లో మండల సర్పంచ్ ల సంగం అధ్యక్షుడు కోస్గి సురేందర్ మేనల్లుడు సునీల్ కుమార్ మానస వివాహ మహోత్సవ కార్యక్రమం శుక్రవారం జరిగింది ఈ కార్యక్రమానికి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఈ కార్యక్రమంలో మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మన్నే శంకర్ యాదవ్ వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచులు వార్డు సభ్యులు పీఏసీఎస్ చైర్మన్లు పిఏసిఎస్ డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఉప్పల్ స్టేడియంలో కేబుల్ చోరీ కలకలం సీసీటీవీ వ్యవస్థ నిర్వీర్యం చేసిన నిందితుడు అరెస్ట్

**ఉప్పల్ మే 08 ( జనం సాక్షి ):** రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం ఉప్పల్ లో కేబుల్ చోరీ ఘటన వెలుగులోకి రావడం కలకలం రేపింది. స్టేడియంలోని పవర్ మరియు సి ఏ టి-6 నెట్‌వర్క్ కేబుళ్లను దొంగిలిస్తూ సీసీటీవీ వ్యవస్థను నిర్వీర్యం చేసిన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. రామంతపూర్ ప్రాంతానికి చెందిన జిత్తు సోలంకి (20) అనే యువకుడు ఈ చోరీలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు.పోలీసుల వివరాల ప్రకారం, స్టేడియం పరిధిలో గత కొంతకాలంగా కేబుళ్లు మాయమవుతుండడంతో అధికారులు అనుమానం వ్యక్తం చేశారు. ముఖ్యంగా సీసీటీవీ కెమెరాలకు కనెక్ట్ అయిన సి ఏ టి -6 నెట్‌వర్క్ కేబుళ్లు, పవర్ లైన్లు దొంగిలించబడటంతో భద్రతా వ్యవస్థకు అంతరాయం ఏర్పడింది. దీంతో స్టేడియం యాజమాన్యం ఫిర్యాదు చేయగా పోలీసులు ప్రత్యేక దర్యాప్తు ప్రారంభించారు.స్టేడియం పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించిన పోలీసులు అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని గుర్తించారు. సాంకేతిక ఆధారాలు, స్థానిక సమాచారం ఆధారంగా నిందితుడు జిత్తు సోలంకిని రామంతపూర్ లో అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతడు మద్యం, సిగరెట్ అలవాట్లకు బానిసై డబ్బుల కోసం ఈ చోరీలకు పాల్పడినట్లు అంగీకరించినట్లు సమాచారం.అంతేకాకుండా గతంలో కూడా ఇదే తరహా చోరీ కేసుల్లో అతడికి సంబంధం ఉన్నట్లు పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది. స్టేడియం భద్రతా వ్యవస్థను దెబ్బతీసే విధంగా కేబుళ్లు తొలగించడం తీవ్ర నిర్లక్ష్య చర్యగా పోలీసులు పేర్కొన్నారు. నిందితుడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు అధికారులు తెలిపారు.ఈ ఘటనతో స్టేడియం పరిధిలో భద్రతా ఏర్పాట్లపై అధికారులు మరింత అప్రమత్తమయ్యారు. ముఖ్యమైన క్రీడా వేదికల్లో భద్రతా వ్యవస్థల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పోలీసులు వెల్లడించారు.

## పశువుల ఆసుపత్రికి మందులు జాగ్రత్త కొరకు ఫ్రిడ్జ్ అందజేసిన గ్రామసర్పంచ్ కొండల్ యాదవ్



**నవాబుపేట్ మే 8 ( జనం సాక్షి)** నవాబుపేట్ మండల పరిధిలోని ఎల్లకొండ గ్రామంలో వెటర్నరీ ఆసుపత్రికి వేసవికాలంలో పశువులకు ఇంజక్షన్లు మందులు నిలువ ఫ్రిడ్జ్ ని అందజేసిన ఎల్లకొండ గ్రామ సర్పంచి కొండల్ యాదవ్ శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎల్లకొండ గ్రామంలో వెటర్నరీ ఆసుపత్రిలో ఉన్నటువంటి ఎండాకాలంలోపశువులకు అందజేసి మందులు ఇంజక్షన్లు ఎండలకు అడుగుతున్న సందర్భంగా గ్రామ సర్పంచిని వెటర్నరీ డాక్టర్ శ్రీ ప్రియ ఆస్పత్రిలో మందులు ఇంజక్షన్లు వేసవికాలంలో పడవుతున్న సందర్భంగా ఫ్రిడ్జ్ అయితే బాగుంటుందని ఆమె అన్నారు. డాక్టర్ శ్రీ ప్రియ ఆస్పత్రిలో ఉంటే బాగుంటుందన్న సందర్భంగా వెంటనే నేను అందజేస్తానని గత రెండు రోజులకు క్రితం డాక్టర్ తో మాట్లాడినారు. వెంటనే గ్రామ సర్పంచి కొండల్ యాదవ్ ఫ్రిడ్జిఅందజేసినారు ఎల్లకొండ గ్రామంలో నటువంటి వెటర్నరీ ఆసుపత్రికి మాదిరెడ్డిపల్లి, మై తాప్కాన్ గుడా, లింగంపల్లి, గొల్లగూడ, ముబారకపూర్ గ్రామాల నుండి పశువులను ఆసుపత్రికి తీసుకు వస్తున్న సందర్భంగా వేసవికాలంలో మందులు ఇంజక్షన్లు దెబ్బతింటున్న సందర్భంగా అవి అందుబాటులో ఉండాలంటే ఫ్రిడ్జ్ ఉంటే బాగుంటుందని ఆయా గ్రామాల రైతులు పేర్కొన్నారు. ఎల్లకొండ గ్రామ సర్పంచిని ఆ యొక్క పశువులకు కాపర్లు ఫ్రిడ్జ్ ఇప్పిస్తే బాగుంటుందని వారి కోరిక మేరకు వెటర్నరీ గ్రామ సర్పంచి ఫ్రిడ్జ్ ని అందజేశారు. ఈ ఫ్రిజ్ని అందజేసిన సందర్భంగా ఆయా గ్రామం ప్రజలు ఎల్లకొండ గ్రామ సర్పంచ్ కొండల్ యాదవ్ కు ధన్యవాదాలు తెలిపారు

## సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లకు నియామక పత్రాలు,ఐడి కార్డులు అందజేసిన తహసిల్దార్



**బొంరాస్ పేట, మే 8 (జనం సాక్షి):** మండల పరిధిలో ఈనెల 11 నుండి ప్రారంభం కానున్న జనగణన 2027 కు సంబంధించి శుక్రవారం తహసిల్దార్ పద్మావతి సూపర్వైజర్లు,ఎన్యూమరేటర్లకు నియామక పత్రాలు ఐడి కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోమవారం నుండి ప్రారంభం కానున్న జనగణలలో భాగంగా చేపట్టే ఇండ్ల గణన,కుటుంబాల గుర్తింపుకు సంబంధించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమన్వయంతో విజయవంతంగా పూర్తి చేయాలని జనగణన ఇన్చార్జి ఆఫీసర్ పద్మావతి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జనగణన సూపర్వైజర్లు మర్పల్లి రవీందర్,కే.ప్రశాంత్ కుమార్,భవాని,ఎన్యుమరేటర్లు శ్రీప్రియ,అనిల్ కుమార్, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వాటర్ వర్క్స్ ఎండిని కలిసిన ఎమ్మెల్యే

## ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



హయత్ నగర్, మే 08 (జనం సాక్షి) ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి  వాటర్ వర్క్స్ అండ్ సీవరేజ్ బోర్డు మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి ని వారి కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి నియోజకవర్గ పరిధి లోని పలు ప్రజా సమస్య లపై చర్చించారు. ఈ సందర్భంగా చంపాపేట్ డివిజన్ (కర్మన్‌ఘాట్) పరిధిలోని క్రాంతినగర్ కాలనీలో బోర్‌వెల్ విద్యుత్ కనెక్షన్ పునరుద్ధరణ చేయాలని కోరారు. కాలనీలో సుమారు 300 కుటుంబాలు నివసిస్తున్నాయని, వీరిలో అధిక సంఖ్యలో పేద, మధ్యతరగతి కుటుంబాలే ఉన్నాయని తెలిపారు. తీవ్ర తాగునీటి సమస్య కారణంగా ప్రజలు బోర్‌వెల్‌లపై ఆధారపడుతున్నారని తెలిపారు. గతంలో బోర్‌వెల్‌కు సంబంధించిన విద్యుత్ బిల్లులను జీహెచ్ఎంసీ చెల్లించగా, వాటర్ వర్క్స్ వారు తమ ఆధీనంలోకి తీసుకున్న తర్వాత బిల్లులు చెల్లించకపోవడంతో ప్రస్తుతం రూ.6,38,641/- బకాయిని కాలనీవాసులే చెల్లించాలని విద్యుత్ శాఖ నోటీసులు జారీ చేయడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని బోర్‌వెల్ విద్యుత్ కనెక్షన్‌ను తక్షణమే పునరుద్ధరించి బకాయి బిల్లులను చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఇకనుండి వచ్చే బిల్లులను అసోసియేషన్ వారే కట్టుకునే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. బి.యన్.రెడ్డి నగర్ సాగర్ కాంప్లెక్స్ పరిసరా లలో ట్రంక్ లైన్ పనుల అంశాన్ని ఎం.డి. దృష్టికి తీసుకెళ్లారు. సాగర్ కాంప్లెక్స్ నుంచి వచ్చే డ్రైనేజీ నీరు సరైన అవుట్‌లెట్ లేక గుర్రంగూడ ఫారెస్ట్, హరిహరపురం కాలనీలోకి చేరుతూ ఫారెస్ట్ ప్రాంతం లోని రెండు చెరువులు మురికి కూపాలుగా మారిపోయాయని తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా నూతన ట్రంక్ లైన్ మంజూరు చేయాలని కోరారు. ప్రస్తుతం సరూర్‌నగర్ చెరువు పరిధిలో 2.5 ఎం ఎల్ డి సామర్థ్యం మాత్రమే ఉన్న నేపథ్యంలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని దానిని 9 లేదా 10 ఎం ఎల్ డి వరకు పెంచాలని కోరారు. దీనివల్ల చెరువులో కలుషిత నీరు తగ్గడంతో పాటు దుర్వాసన సమస్య తగ్గి, నీటి నాణ్యత మెరుగుపడి పరిసర కాలనీల ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని తెలియజేశారు. నియోజకవర్గం లోని డ్రైనేజీ సమస్యలు కూడా పరిష్కారం చేయాలనీ కోరారు. శివారు ప్రాంతాల్లో ఉన్న ప్రతి ఇంటికి మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఎండి అశోక్ రెడ్డి మాట్లాడుతూ తప్పకుండా సుధీర్ రెడ్డి చెప్పిన అంశాలను పరిగణనలో తీసుకొని సంబంధించిన అధికారులకు తగు ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ బారాస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద రెడ్డి, చంపాపేట్ డివిజన్ యువ నాయకులు గండికోట శ్రీనాథ్, కాలనీవాసులు ఆనంద్, దివాకర్, సత్యనారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# దళితులు, గిరిజనులు, బీసీలు, ఏకం కావాలి

## బీసీ ప్రభంజనం కన్వీనర్ ఉప్పు సత్యనారాయణ



**హయత్ నగర్, మే 08 (జనం సాక్షి)** మే 24 న ఎల్బీనగర్ లో జరగనున్న బీసీ ప్రభంజనం సభకు బీసీ ఉద్యమ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరు అవుతారని, బీసీ ప్రభంజనం కన్వీనర్ ఉప్పు సత్యనారాయణ తెలిపారు. ఆర్ కృష్ణయ్య ను ఆయన నివాసంలో కలిసి బీసీ ప్రభంజనం సభకు రావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉప్పు సత్యనారాయణ మాట్లాడుతూ బీసీ ఉద్యమానికి మద్దతుగా జరుగుతున్న బీసీ ప్రభంజనం సభకు ఖచ్చితంగా హాజరు అవుతానని వారు హామీ ఇచ్చారు అని తెలిపారు. వచ్చే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో బీసీలకు దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని, బీసీ ప్రభంజనం నిర్వహించడం జరుగుతుందని వివరించారు. గతంలో ఎల్బీనగర్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా సేవలు అందించిన ఆర్ కృష్ణయ్య ఎల్బీనగర్ లో జరిగే బీసీ ప్రభంజనం సభకు హాజరు కావడం బీసీ ఉద్యమానికి స్ఫూర్తిని ఇస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రాజకీయాలకు అతీతంగా జరిగే బీసీ ప్రభంజనం సభకు అన్ని రాజకీయ పార్టీలకు చెందిన బీసీ నేతలు హాజరు కానున్నారు అని అన్నారు. మే 24 న ఎల్బీనగర్ లో జరిగే బీసీ ప్రభంజనం సభ బీసీ ఉద్యమంలో చారిత్రాత్మకంగా నిలిచి పోతుందని, బీసీ ప్రభంజనం సమన్వయకర్త టియుడబ్ల్యుజె రాష్ట్ర నాయకులు జాల కిషన్ అన్నారు. రాష్ట్రంలోని అన్ని బీసీ సంఘాల నాయకులు మేధావులు, విద్యావంతులు, బీసీ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొంటారని కిషన్ ఈ సందర్భంగా తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఏకం కావాలి అని జెఏసి కన్వీనర్ తెలంగాణ వెంకన్న విజ్ఞప్తి చేశారు. మే 24 న జరిగే సభకు ఎస్సీ, ఎస్టీ, బీసీ జెఏసి సంపూర్ణంగా మద్దతు ప్రకటిస్తుందని ఆయన తెలిపారు. రాజ్యాధికారానికి దూరంగా ఉన్న దళితులు, గిరిజనులు, బీసీలు ఏకం కావాలి అని అభిప్రాయపడ్డారు.

# వైభవంగా హనుమంతుని విగ్రహ ప్రతిష్టాపన

## గ్రామస్తులు ఆహ్వానించిన రాని ఎమ్మెల్యే శంకరయ్య



**జిల్లేడు చౌదరిగుడా (జనంసాక్షి )** హనుమాన్ విగ్రహ ప్రతిష్టాప న అనేది హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైనది హైదరాబాద్ వంటి ప్రాంతాలలో అనేక హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు అత్యంత వైభావంగా జరుగుతున్నాయి.జిల్లేడు చౌదరిగూడ మండల పరిధి వీరన్నపేట్ గ్రామంలో హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం మూడు రోజులుగా ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులతో పాటు ఇతరులు పలువురు విగ్రహానికి తమవంతుగా ఆర్థిక సహకారం అందించారు. హనుమాన్ ప్రతిష్టాపన విశేషాలు:శు భ సమయం: శాస్త్రోక్తంగా నిశ్చయించిన ముహూర్తంలో విగ్రహ ప్రతిష్టాపన, ప్రాణ ప్రతిష్ట చేశారు విగ్రహ రకాలు: ఇంటికి లేదా దేవాలయానికి పంచముఖి హనుమాన్ విగ్రహం రక్షణ, శ్రేయస్సుకు చాలా మంచిదని పరిగణించబడుతుంది.ధ్వజస్తంభ ప్రతిష్టాపన: విగ్రహంతో పాటు ధ్వజస్తంభ ప్రతిష్టాపన కూడా ప్రత్యేక పూజలతో చేశారు.ప్రాణ ప్రతిష్టాపన: విగ్రహాన్ని శాశ్వతమైన దైవిక శక్తిగా మార్చుడానికి పండితులచే వేద మంత్రోచ్చారణలతో ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. ఇందులో భాగంగా గ్రామస్తులు ముఖ్య అతిథులను ఆహ్వానించారు ఎమ్మెల్యే శంకరయ్య,తో పాటు మాజీ ఎమ్మెల్యే లను ముఖ్యఅతిథులుగా ఆహ్వానించారు మాజీ ఎమ్మెల్యే లు హాజరైయ్యారు కానీ ఎమ్మెల్యే శంకర్ రాలేక పోయారు.

### వడిచర్ల సర్పంచ్ సోదరి వివాహానికి

# హాజరైన సీఎం రేవంత్ రెడ్డి



**బొంరాస్ పేట, మే 8 (జనం సాక్షి):** మండల పరిధిలోని వడిచర్ల గ్రామ సర్పంచ్ పట్ల గోపాల్ రెడ్డి సోదరి వివాహం శుక్రవారం కొడంగల్ పట్టణంలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్లో జరిగింది. వెంకటేశ్వర స్వామి ఆలయ భూమి పూజ నిర్వహించిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెళ్లి వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

### జనగణన సొంతంగా నమోదు చేసుకోవచ్చు

# ప్రతి ఒక్కరూ జనగణనలో పాల్గొనాలి

## కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి



**మహేశ్వరం,మే 8(జనంసాక్షి):** జనగణనను సొంతంగా మొబైల్ ఫోన్లో నమోదు చేసుకోవచ్చు అని కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి అన్నారు.శుక్రవారం కందుకూరు మండల కేంద్రంలో జనగణనలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...ప్రతి వ్యక్తి జనగణన సొంతంగా చేసుకోవాలని కోరారు.జనగణనలో మొదటి దశలో భాగంగా ఇండ్లకు సంబంధించిన గణన జరుగుతుందన్నారు.జనగణనలో వివరాలు తెలిపితే ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు,దేశ, రాష్ట్ర అభివృద్ధిలో వివరాలు తోడ్పడుతాయన్నారు.తమ వివరాలను వెబ్ సైట్ లో నమోదు చేసుకోవచ్చున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సెన్సస్ అధికారి శిరీష,కందుకూరు తహశీల్దార్ గోపాల్,ఎంపీడీవో సరిత, కలెక్టరేట్ అధికారి వినోద్,పలు గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

### కన్నుల పండుగగా శ్రీ కంఠమహేశ్వర స్వామి

# సురమాంబ దేవిల విగ్రహ ప్రతిష్ట

**శామీర్ పేట్, మే (జనం సాక్షి )** అంగరంగ వైభోగంగా శ్రీ కంఠమహేశ్వర స్వామి, సురమాంబ దేవి, వనం ఎల్లమ్మ, వనం మైసమ్మ  ల విగ్రహా లను ప్రతిష్టించారు. మూడు చింతలపల్లి మున్సిపల్ జగ్గం గూడ  పరిధిలో గౌడ సంఘం ఆధ్వర్యంలో భక్తుల కోలాహలం, వేద బ్రాహ్మణుల మంత్రోశ్చరణల మధ్య ఎంతో భక్తిశ్రద్ధలతో విగ్రహాలను ప్రతిష్టించారు. విగ్రహా ప్రతిష్ట మహోత్సవానికి ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి, మూడు చింతలపల్లి మండలం మాజీ ఎంపీపీ హారిక మురళి గౌడ్, ఉమ్మడి శామీర్ పేట మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్, వివిధ పార్టీల నాయకులు మద్దుల శ్రీనివాస్ రెడ్డి, మధుకర్ రెడ్డి, బుద్ధి శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, భాస్కర్ యాదవ్, కౌన్సిలర్లు విష్ణువర్ధన్ రెడ్డి, జంగారెడ్డి విచ్చేసి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# ఒడిశా నుంచి సూరత్‌కు గంజాయి అక్రమ రవాణా

- ఇద్దరు ముఠా సభ్యుల అరెస్టు
- రూ. 8.95లక్షల విలువ చేసే 18 కిలోల గంజాయి స్వాధీనం

**సికింద్రాబాద్(జనంసాక్షి):** రైళ్లలో గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను సికింద్రాబాద్ జీఆర్‌పీ పోలీసులు, ఆర్‌పీఎఫ్ సిబ్బంది కలిసి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో అరెస్టు చేశారు. ఇద్దరిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి 17.909 కిలోల డ్రై గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన గంజాయి విలువ సుమారు రూ.8,95,450 గా ఉంటుందని అధికారులు వెల్లడించారు. కాగా గంజాయి సప్లాయర్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు సికింద్రాబాద్ రైల్వే డీఎస్పీ జావేద్ ఆర్పీఎఫ్ ఇన్స్పెక్టర్ సారస్వత్, జీఆర్పీ ఇన్స్పెక్టర్ సాయి ఈశ్వర్ గౌడ్ తో కలిసి శుక్రవారం మీడియాకు వివరాలు వెల్లడించారు. ఒడిశా రాష్ట్రానికి చెందిన దీపక్ స్వైన్ (24)తో పాటు 16 ఏళ్ల బాలుడు తమ కుటుంబాలతో గుజరాత్ రాష్ట్రం సూరత్ లో నివాసం ఉంటున్నారు. కాగా ఇద్దరు కలిసి ఇటీవల తమ స్వగ్రామమైన ఒడిశాకు వెళ్లారు. అక్కడ రాజేష్ కుమార్ అనే గంజాయి స్మగ్లర్ వారిని సంప్రదించి, గంజాయి తరలిస్తే ప్రతి ప్యాకెట్‌కు రూ.7 వేల చొప్పున ఇస్తానని ఆశ చూపించాడు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వారు గంజాయిని రైళ్లలో తరలించేందుకు అంగీకరించారు. ఈ క్రమంలో ఈనెల7న తెల్లవారుజామున ఫుల్బాని అటవీ ప్రాంతంలో




రాజేష్ కుమార్ నుంచి రెండు ట్రాలీ సూట్ కేసుల్లో ఉన్న గంజాయి ప్యాకెట్లను స్వీకరించారు. అనంతరం విశాఖ ఎక్స్ ప్రెస్ లో సికింద్రాబాద్‌కు చేరుకుని, అక్కడి నుంచి సూరత్ వెళ్లేందుకు రాత్రి రైలు కోసం ఎదురుచూస్తూ జనరల్ వెయిటింగ్ హాల్‌లో ఉన్నారు. ఈ సమయంలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్న జీఆర్ పీ, ఆర్‌పీఎఫ్ సిబ్బంది కి అనుమానం వచ్చి తనిఖీ చేయగా గంజాయి బయటపడింది. వెంటనే ఇద్దరినీ అదుపులోకి తీసుకుని మొత్తం 9 ప్యాకెట్లలో ఉన్న 17.909 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయి స్మగ్లర్ రాజేష్ కుమార్ పరారీలో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.

# పరిగి నియోజకవర్గంలోని దేవాలయాలను పట్టించుకోండి సారు

**ముకుంద నాగేశ్వర్**



**పరిగి మే 8 జనం సాక్షి** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత కోడంగల్ నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధితో పాటు పరిగి నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధి మరియు అన్యాక్రాంతమైన దేవాలయ భూముల పరిరక్షణకు కృషి చేయాలి. గౌరవ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గం లోని పలు దేవాలయాల అభివృద్ధికి నిధులు కేటాయించడం శుభ పరిణామం, అదేవిధంగా పరిగి నియోజకవర్గంలోని సంవత్సరాల చరిత్ర ఉన్న అతి పురాతనమైనటువంటి పరిగి పట్టణంలోని వేణుగోపాల స్వామి ఆలయం, దొంగ ఎంకేపల్లి లోని సంజీవ స్వామి ఆలయం, రాకంచెర్ల ఆలయం దామగుండశీ ఆలయం, పాంబండ దేవాలయాల అభివృద్ధికి నిధులు కేటాయించడంతోపాటు ఆలయాలకు ఉన్నటువంటి భూములను పరిరక్షించాలని అన్యాక్రాంతమైన భూములను తిరిగి ఆలయం పేరిట మార్చాలని కోరుతున్నాం పరిగి పట్టణంలోని వేణుగోపాల స్వామి ఆలయం ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోనే అతి పురాతనమైన ఏకైక కృష్ణస్వామి దేవాలయం ఆ దేవాలయం పేరుతోనే కిష్టమ్మ గుళ్ల తండా అనే గ్రామం వెలిసింది దశాబ్దాల నుండి దేవాలయాన్ని పట్టించుకోక శిథిలావస్థకు చేరుకుంది కావున ఈ ఆలయానికి సంబంధించిన భూములను పరిరక్షించడంతో పాటు ఆలయ అభివృద్ధికి 10 కోట్ల రూపాయల నిధులు కేటాయించి ఆలయ అభివృద్ధి చేయాలని కోరుతున్నాం దోమ మండలం దొంగ ఎంకేపల్లి గ్రామంలోని శ్రీ సంజీవ స్వామి ఆలయానికి ఉన్న భూములు కూడా అన్యాక్రాంతమయ్యాయి దేవాలయం కూడా శిథిలావస్థలో ఉంది కావు దేవాలయ అభివృద్ధికి 10 కోట్ల రూపాయల నిధులు కేటాయించడంతో పాటు అన్యాక్రాంతమై ప్రైవేటు వ్యక్తుల పైకి చేరిన ఆలయ భూముల వివరాలను సేకరించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం అదేవిధంగా పూడూరు మండలంలోని వీరభద్ర స్వామి ఆలయం, దామగుండం రామలింగేశ్వర స్వామి ఆలయం, పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయం, రాకంచెర్ల దేవాలయం అభివృద్ధికి అదేవిధంగా నియోజకవర్గంలో ఇంకా ఏవైనా దేవాలయాలు ఉంటే వాటికి నిధులు కేటాయించి ఆలయాల అభివృద్ధికి కృషి చేయాలని, జిల్లాలో దేవాలయాలపై ఉన్న భూములను అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాలని కోరుతున్నాం.

## పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో

# పశుగర్భకోశ వ్యాధి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**చంద్రాయన్ పల్లి గ్రామ సర్పంచ్ కోసిగి శివకుమార్**



**మోమిన్ పేట మే 08 ( జనం సాక్షి)** పశు గర్భకోశ వ్యాధి ఉచిత వైద్య శిబిరాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని చంద్రాయన్ పల్లి గ్రామ సర్పంచ్ కోసిగి శివకుమార్ పేర్కొన్నారు శుక్రవారం మండల పరిధిలోని. చంద్రాయన్ పల్లి గ్రామంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ మరియు పశు గణాభివృద్ధి సంస్థ వారి ఉచిత పశు వైద్య చికిత్స శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాడి పశువులకు గర్భకోశ పరీక్షలు లేగ దూడలకు నట్టల నివారణ మందులు ఇవ్వడం జరుగింది. కృత్రిమ గర్భధారణ ద్వారా జన్మించిన ఉత్తమ మేలు రకం జాతి దూడల ప్రదర్శన చేయడం జరిగింది.పశువులకు జీవాలకు మందులు ఇచ్చి మేలు రకమైన పశుగ్రాసాలను ప్రదర్శించి వాటి ఉపయోగాలు తెలుపుతూ ప్రభుత్వం అందిస్తున్న 75% సబ్సిడీ పశుగ్రాస విత్తనాలను గురించి తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ గీత గ్రామ ఉపసర్పంచ్ రామ్ రెడ్డి వార్డు సభ్యులు రైతులు పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు..

# ప్రతి ఒక్కరూ జనగణనలో పాల్గొనాలి

**మహేశ్వరం తహశీల్దార్ చిన్నఅప్పలనాయుడు**




**మహేశ్వరం,మే8 (జనంసాక్షి):** ప్రతి ఒక్కరూ జనగణనలో పాల్గొనాలని మహేశ్వరం తహశీల్దార్ చిన్న అప్పలనాయుడు అన్నారు.శుక్రవారం మహేశ్వరం మండల కేంద్రంలో జనగణనలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ చిన్న అప్పలనాయుడు మాట్లాడుతూ...జనగణనలో వివరాలు తెలిపితే ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు,దేశ, రాష్ట్ర అభివృద్ధిలో వివరాలు తోడ్పడుతాయన్నారు.తమ వివరాలను వెబ్ సైట్ లో నమోదు చేసుకోవచ్చున్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ నరేష్,పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ సభ విజయోత్సవానికి బైక్ ర్యాలీ

**వందమందితో బైక్ ర్యాలీ నిర్వహించిన బీజేపీ నాయకులు శ్రీరామ్ వెంకటేష్**



**సికింద్రాబాద్న(జనంసాక్షి):** సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో ఈనెల 10న నిర్వహిస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభకు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా తరలిరావారలని కోరుతూ సామాజిక కార్యకర్త, బీజేపీ నాయకులు శ్రీరామ్ వెంకటేష్ శుక్రవారం తార్నాక నుంచి ఆర్టీసీ ఎక్స్ రోడ్డు వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. సుమారు మంద మంది కార్యకర్తలతో తార్నాక నుంచి ఓయూ,విద్యానగర్ మీదుగా ఎక్స్ రోడ్డు కు చేరుకుని ఎక్స్ రోడ్డులో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ పాల్గొంటున్న బైక్ ర్యాలీలో కలిసి ర్యాలీ నిర్వహించారు. అంతకు ముందు ఆయన తార్నాకలో మీడియాతో మాట్లాడుతూ... అభివృద్ధి అంటే మోడీ – మోడీ అంటే అభివృద్ధి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కంకణం కట్టుకుందని,రాష్ట్ర అభివృద్ధి ప్రధాని అనేక కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రాన్ని ప్రగతి పదంలో నిలిపారన్నారు. ఈ నెల 10వ తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరగబోయే మహాసభలో ప్రధాని మోదీకి సుమారు రూ. 7,823 కోట్ల భారీ ప్రాజెక్టుల ను ప్రారంభించి తెలంగాణ భవిష్యత్తును మార్చబోతున్నారని అన్నారు. రైల్వే స్టేషన్లు ఆధునీకరణ, కొత్త హైవే లు, మల్కాపూర్ వేల సంఖ్యలో రాబోయే ఉద్యోగాలే మన లక్ష్యంగా ముందుకు సాగుతన్నారని,ఈ అభివృద్ధి యజ్ఞంలో మనమంతా భాగస్వామ్యం అవుదాం అవుతూ ప్రధాని మోడీకి ఘనస్వాగతం పలుకుదామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# చలో పరేడ్ గ్రౌండ్ గోడ పత్రిక ఆవిష్కరణ



**సికింద్రాబాద్(జనంసాక్షి):** సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో ఈ నెల 10వ తేదీన నిర్వహించే బహిరంగ సభకు ప్రతి ఒక్కరూ తరలి రావాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు పిలునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం బీజేపీ రాష్ట్ర మీడియా ప్యానల్ సభ్యులు రాముఒర్మ ఆధ్వర్యంలో ఛలో పరేడ్ గ్రౌండ్స గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించే బహిరంగ సభలో ప్రధానమంత్రి మోదీ తెలంగాణ హాజరై ప్రజలను, బిజెపి కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించనున్నారని చెప్పారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలను జాతికి అంకితం చేయనున్నారని తెలిపారు. మోదీకీ స్వాగతం పలికేందుకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, వెంకటేష్ గౌడ్, గణేష్ ముదిరాజ్ , అనిత, అనూష, సతీష్ రెడ్డి, కరుణాకర్, జాడి రమేష్, దేవా, గోవర్ధన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జేబీఐఈటీలో ఘనంగా ప్లేస్‌మెంట్ డే-2026

# 95 శాతం ప్లేస్‌మెంట్లు, 900కిపైగా జాబ్ ఆఫర్లు




**మొయినాబాద్ మే08, జనంసాక్షి:** జేబీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ భాస్కర్ ఇంజినీరింగ్ కాలేజ్ సంయుక్త ఆధ్వర్యంలో 'ప్లేస్‌మెంట్ డే--2026' కార్యక్రమాన్ని హైదరాబాద్‌లోని జేబీ×జు క్యాంపస్‌లో ఉన్న ఎంఎన్ఆర్ ఓపెన్ ఎయిర్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. 2026 ఉత్తీర్ణుల బ్యాచ్ సాధించిన విశిష్ట ప్లేస్‌మెంట్ విజయాలను గుర్తిస్తూ ఈ కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు.ఈ వేడుకకు పరిశ్రమల ప్రముఖులు, విద్యావేత్తలు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ముఖ్య అతిథిగా టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (జఆ) అకాడెమిక్ అలయన్సెస్ ఏపీ ఓ తెలంగాణ రీజన్ హెడ్ రిచర్డ్ కింగ్ ఛత్రగడ్డ పాల్గొన్నారు. ప్రత్యేక అతిథిగా ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ చేవెళ్ల జోన్ డీసీపీ యోగేష్ గౌతమ్ హాజరయ్యారు.గౌరవ అతిథులుగా బ్రాడ్‌రిడ్జ్ అసోసియేట్ మేనేజర్ గడవిల్లి బాబ్జీ, విర్టూసా ఇండియా క్యాంపస్ లీడ్ అభిషేక్ దోయిజోడే, బోష్ గ్లోబల్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ లిమిటెడ్‌కు చెందిన శశికళ రెడ్డి, కాగ్నిజెంట్ క్యాంపస్ రిలేషన్‌షిప్ పార్ట్నర్ ప్రవీణ్ డీజీ పాల్గొన్నారు. 740 మందికి పైగా విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు సభను ఉద్దేశించి జేబీజు కార్యదర్శి జె.వి. కృష్ణారావు మాట్లాడుతూ, నాణ్యమైన విద్యతో పాటు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడమే సంస్థ లక్ష్యమన్నారు. 740 మందికి పైగా విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు పొందడం సంస్థకు గర్వకారణమని తెలిపారు.అత్యధిక ప్యాకేజ్ రూ.15 లక్షలు ఈ సందర్భంగా ప్లేస్‌మెంట్ గణాంకాలను వెల్లడించారు. క్యాంపస్‌కు వచ్చిన కంపెనీలు -- 40 ,అత్యధిక ప్యాకేజ్ -- రూ.15 లక్షలు (రాకెట్‌జీ) సగటు ప్యాకేజ్ -- రూ.5 లక్షలు ప్లేస్‌మెంట్ శాతం -- 95% ఉన్నత విద్యలకు వెళ్లిన వారు --5%2022 నుంచి 2026 వరకు జేబీ×జులో 3750కిపైగా ప్లేస్‌మెంట్లు నమోదయ్యాయని నిర్వాహకులు తెలిపారు.ప్రఖ్యాత సంస్థల్లో ఉద్యోగాలు,అమెజాన్, టీసీఎస్, ఇన్ఫోసిస్, ఎజా, కియా ఇండియా, ఫాక్స్‌కాన్, బోష్, కాగ్నిజెంట్, బ్రాడ్‌రిడ్జ్, విర్టూసా వంటి ప్రముఖ సంస్థలు విద్యార్థులను ఎంపిక చేశాయి. వైఖరి, క్రమశిక్షణే భవిష్యత్తును నిర్ణయిస్తాయి, ముఖ్య అతిథి రిచర్డ్ కింగ్ ఛత్రగడ్డ మాట్లాడుతూ, డిగ్రీ మొదటి అవకాశాన్ని ఇస్తుందని, కానీ వ్యక్తిత్వం, క్రమశిక్షణ, కమ్యూనికేషన్ నైపుణ్యాలే భవిష్యత్తును తీర్చిదిద్దుతాయని విద్యార్థులకు సూచించారు డీసీపీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ, నిజాయితీ, నిరంతర కృషి, ఒత్తిడిలో ప్రశాంతత విజయానికి కీలకమని తెలిపారు. విద్యార్థులకు నూతన అధ్యాయం గౌరవ అతిథులు గడవిల్లి బాబ్జీ, అభిషేక్ దోయిజోడే, శశికళ రెడ్డి, ప్రవీణ్ డీజీ మాట్లాడుతూ, విద్యార్థులు నిరంతర అభ్యాసం, ఆవిష్కరణల వైపు అడుగులు వేయాలని సూచించారు.జేబీ×జు ప్రిన్సిపల్ పి.సి. కృష్ణమాచారి స్వాగత ప్రసంగం చేశారు. 2026 బ్యాచ్ సాధించిన విజయాలు సంస్థ ప్రతిష్టను మరింత పెంచాయని అన్నారు. కార్యక్రమంలో జేబీ గ్రూప్ డైరెక్టర్ ప్రొఫెసర్ చి. సంజయ్, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, ప్లేస్‌మెంట్ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ ఆదివారమే చివరి అవకాశం, స్వీయ గణనలో వెంటనే పాల్గొనండి



**మొయినాబాద్ మే 08 ( జనం సాక్షి )** జనాభా లెక్కలు--2027లో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వీయ గణన ప్రక్రియ ఈ నెల ఆదివారం ముగియనున్న నేపథ్యంలో, ప్రతి కుటుంబం తప్పనిసరిగా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మొయినాబాద్ తహశీల్దార్ రవీందర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఇప్పటివరకు నమోదు చేసుకోని వారు ఆలస్యం చేయకుండా వెంటనే స్వీయ గణన పూర్తి చేయాలని ఆయన సూచించారు.
ఈ సందర్భంగా తహశీల్దార్ రవీందర్ మాట్లాడుతూ, ఆధునిక సాంకేతికతతో ప్రభుత్వం ప్రజలకే స్వయంగా తమ కుటుంబ వివరాలు నమోదు చేసుకునే అవకాశం కల్పించింది. దీని ద్వారా సమయం ఆదా కావడంతో పాటు, గణన ప్రక్రియ పారదర్శకంగా మరియు వేగవంతంగా పూర్తవుతుంది. ప్రతి కుటుంబం బాధ్యతగా పాల్గొనాలి. అని తెలిపారు. స్వీయ గణన కోసం ప్రభుత్వం ప్రత్యేక వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిందని, కుటుంబ పెద్ద మొబైల్ నంబర్‌తో ఓటీపి ద్వారా లాగిన్ అయి జిల్లా, గ్రామం లేదా పట్టణం, పిన్ కోడ్, ఇంటి లొకేషన్ తదితర వివరాలను నమోదు చేయాలని సూచించారు. అనంతరం గృహానికి సంబంధించిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి వివరాలను సమర్పించిన తర్వాత ప్రత్యేకంగా ఎస్ ఈ ఐ డి జారీ అవుతుందని వివరించారు. మే 11 తర్వాత ఇంటికి వచ్చే జనాభా గణన అధికారికి ఈ ఎస్ ఈ ఐ డి చూపిస్తే నమోదు ప్రక్రియ సులభంగా పూర్తవుతుందని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతోనే జనాభా గణన విజయవంతమవుతుందని ప్రతి కుటుంబం ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.మన సమాచారం.మన చేతుల్లోనే" అనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, గడువు ముగియకముందే స్వీయ గణన పూర్తి చేయాలని తహశీల్దార్ రవీందర్ కోరారు.

## లైన్స్ క్లబ్‌లో డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి ప్రతిష్టాత్మక కృషి అభినందనీయం

### లైన్స్ క్లబ్ ప్రముఖులు బాబురావు




**మొయినాబాద్. జనం సాక్షి మే 08** విద్య వైద్య రంగాలలో సమాజ సేవ చేస్తూ లైన్స్ క్లబ్ ద్వారా కృషి చేస్తున్న శ్రీనివాస్ రెడ్డి ప్రతిష్టాత్మక కృషి అని లైన్స్ క్లబ్ ప్రముఖులు బాబురావు సునీల్ కుమార్ లు అన్నారు. లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 320 వార్షిక మహాసభలో లైన్స్ క్లబ్ ప్రముఖులు మాట్లాడుతూ డాక్టర్ లోకసాని శ్రీనివాస్ రెడ్డి లైన్స్ క్లబ్ ద్వారా చేస్తున్న సమాజ సేవ విద్యా వైద్యరంగం ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో సమాజసేవలో ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న విద్యా వైద్య రంగాలలో సేవలందిస్తూ సమాజ సేవ కోసం పాటుపడాలని సూచించారు అందులో శ్రీనివాస్ రెడ్డి సమాజానికి సేవలు అందించడంలో ఆదర్శంగా నిలుస్తున్నారని అభినందిస్తూ ఆయనను శాల్వాషీలుతో ఘనంగా సన్మానించారు అనంతరం లోకసాని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ద్వారా సేవలు అందించిన అందుకే గుర్తింపుగా తనకు అభినందించడం ఆనందంగా ఉందని వ్యక్తం చేశారు లైన్స్ క్లబ్ ద్వారా మరింత సేవలు చేసేందుకు ప్రముఖుల ఆధ్వర్యంలో కృషి చేస్తానని తెలిపారు లైన్స్ క్లబ్ మహాసభలో రాష్ట్రవ్యాప్తంగా లైన్స్ సభ్యులు ప్రముఖులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు అందర్నీ అభినందించారు ముున్ముందు సమాజ సేవ విద్య వైద్య రంగాలలో పాలుపంచుకుంటూ ప్రజల మందనలు పొందేందుకు కృషి చేద్దామని అన్నారు ఈ కార్యక్రమంలో లంచ్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలలో ప్రతి పేదోడి సొంతింటి కళ నేరవేరింది

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల, మే 08 (జనంసాక్షి)** కాంగ్రెస్ పాలనలో పట్టణాల్లో, గ్రామాల్లో అర్హులైన పేదలకు సొంతింటి కళ ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా నేరవేరిందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య తెలిపారు. శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని ఇబ్రహీంపల్లి 11 వార్డులో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదోడి సొంతింటి కళ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో సాధ్యమైందన్నారు. ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ సమతావెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు బందారి శైలజా ఆగి రెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల సొసైటీ చైర్మన్ లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, సొసైటీ ఫైండ్ల మధుసూదన్ రెడ్డి, పడాల ప్రభాకర్, రాములు, నాయకులు ఎన్ను సుదర్శన్ రెడ్డి, టేకులపల్లి శ్రీనివాస్, రవీందర్, జగన్ గౌడ్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## దశాల వారీగా గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

### బాకారం గ్రామ సర్పంచ్ ఎల్లని వెంకటేష్ గౌడ్



**మొయినాబాద్, మే 08, జనంసాక్షి:** దశాలవారీగా గ్రామాన్ని అన్ని రంగాల్లో చేయడమే తన లక్ష్యం అని భాకారం జాగిర్ గ్రామ సర్పంచ్ ఎల్లని వెంకటేష్ గౌడ్, పేర్కొన్నారు. మొయినాబాద్ మండల పరిధిలోని బాకారం గ్రామంలో ఉప సర్పంచ్ సుభాష్ చంద్రబోస్ రెడ్డి, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులతో కలిసి సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎల్లని వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి తన లక్ష్యమని, గ్రామాన్ని దశాలవారీగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ నిర్వహణ చేయాలి

### ఫ్యూచర్‌సిటీ కమిషనరేట్ ట్రాఫిక్ డీసీపీ శివమ్ ఉపాధ్యాయ



**చేవెళ్ల, మే 08 (జనంసాక్షి)** ప్రజలకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ నిర్వహణ చేయాలని ఫ్యూచర్సిటీ కమిషనరేట్ ట్రాఫిక్ డీసీపీ శివమ్ ఉపాధ్యాయ తెలిపారు. శుక్రవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను డీసీపీ శివమ్ ఉపాధ్యాయ సందర్శించారు. ఈ సందర్భంగా డ్రంక్అండ్ డ్రైవ్ కేసుల నమోదు విధానాన్ని పరిశీలించారు. స్టేషన్లో ఉన్న ట్రాఫిక్ పరికరాలను చూసిశారు. అంతరం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ప్రధాన రోడ్డుల జంక్షన్లను సందర్శించి ట్రాఫిక్ పరిస్థితిని పరిశీలించారు. అలాగే ట్రాఫిక్ రద్దీ, వాహనాల రాకపోకలను గమనించి ట్రాఫిక్ సిబ్బందికి డీసీపీ సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. వాహనదారులు ట్రాఫిక్ రూల్సాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ట్రాఫిక్ సీఐ సతీష్, ట్రాఫిక్ పోలీస్ లు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కొడంగల్‌ను బంగారు తునకగా మారుద్దాం



ఒక నందనవనంగా పాడి పంటలతో విలసిల్లేలా ముందుకు తీసుకెళ్లేందుకు కలిసి వచ్చు అన్నారు. మాజీ ఎమ్మెల్యే నందారం సూర్యనారాయణ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి టీటీడీ నుంచి నిధులు తెచ్చి అభివృద్ధి చేశారు..ఆగమశాస్త్ర సలహాదారులు సుందరవరదాచార్యులు పెట్టిన ముహూర్తం ప్రకారమే శంకుస్థాపన చేశాం.. వారు ఈ సమయంలో లేక పోవడం దురదృష్టకరం అన్నారు. సుందరవరదాచార్యుల వారీని ఈ ప్రాంత ప్రజలు శాశ్వతంగా గుర్తు పెట్టుకునేలా పేరు ఒక విడిదికి పెట్టమని సూచిస్తున్నామని తెలియజేశారు.

తిరుపతిలో ఏ సాంప్రదాయం ప్రకారం పూజలు చేస్తారో అవే పూజలు కొడంగల్ దేవాలయంలో చేయాలని అన్నారు. ఇది గొప్ప దైవ కార్యక్రమం అనికొడంగల్ పేరు ప్రతిష్టలను దేశ స్థాయిలో నిలబెట్టడానికి ఇది ఉపయోగ పడుతుందన్నారు. మాజీ శాసనసభ్యులు గుర్నాథరెడ్డి ఎన్నో సార్లు గెలిచినా మంత్రి కాలేకపోయారు.కొడంగల్ అభివృద్ధి కోసం ఎన్నో విజఘ్నప్తులు చేసినా ఆనాడు ప్రయోజనం లేక పోయిందన్నారు. 2018 లో కొడంగల్ లో నేను ఓడిపోయిన తర్వాత మల్కాజ్ గిరి ఎంపీగా నిలబడినప్పుడు ఇక్కడి నుంచి అనేక మంది కార్యకర్తలు వచ్చి కష్టపడి గెలిపించారు.ప్రజల ఆశీర్వాధంతో తెలంగాణ ముఖ్యమంత్రిగా నిలబడ్డానని అన్నారు .అందరి సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్నాం.రోజూ కు 18 గంటలు కష్టపడి పనిచేస్తున్నాం చెప్పుకొచ్చారు. రైతు రుణమాఫీ, సన్న బియ్యం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఫీజు రీఎంబర్స్ మెంట్ఇ లా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నామన్నారు.పేదల విద్య, వైద్యం కోసం ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నాం.ఒకప్పుడు కొడంగల్ లో విద్య కోసం పక్కన ఉన్న వికారాబాద్, పరిగి వెళ్లేవారుకొడంగల్ నుంచి అనేక మంది వలసలు పోయే వారని అన్నారు. కొడంగల్ రాష్ట్రంలోనే ఎత్తైన ప్రాంతం నీళ్లు వచ్చే అవకాశం లేక పోయిందని తెలియజేశారు.వడ్లు పండించే పరిస్థితి లేదు కందులు తప్ప ఏమీ పండ లేదన్నారు.ఇందిరమ్మ ఇళ్లు కూడా కట్టుకోలేని అమాయకత్వం కొడంగల్ ప్రజలు ఉన్నారు అన్నారు. ప్రతి తండా కు, గ్రామపంచాయతీకి రోడ్డు నిర్మించుకున్నాంకార్యకర్తలు, నాయకుల కష్టంతోనే నేను ఈ స్థాయికి వచ్చానని అభిప్రాయపడ్డారు. నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని ఏడాదిన్నర లోపు పూర్తి చేసి కృష్ణా నది జలాలు తీసుకురావాలి.కొడంగల్ భూములు కృష్ణా జలాలతో తడవాలన్నారు.నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకం భూసేకరణ బాధ్యత మంత్రి శ్రీహరికి అప్పగిస్తే నెలలోపే పూర్తి చేశారు.ఎత్తిపోతల పథకానికి ఈ నాడు ఏ అడ్డంకులు లేవు.. ఎప్పుడంటే అప్పుడు నిధులు మంజూరు చేస్తాం అని అన్నారు.వికారాబాద్ రైల్వే లైన్ తొంభై శాతం పూర్తైంది.సిమెంట్ పరిశ్రమ వచ్చే ఆరు నెలల్లో నిర్మాణం జరుగుతుంది.. స్థానికంగా ఉద్యోగ, ఉపాది అవకాశాలు మెరుగు అవుతాయి అని వివరించారు.మెడికల్, ఇంజనీరింగ్, ఎటీసీ సెంటర్, నర్సింగ్ కాలేజ్, పాలిటెక్నిక్, సైనిక్ స్కూల్ ఇలా అన్ని విద్యా సంస్థలు కొడంగల్‌లో ఏర్పాటు అవుతున్నాయి.యేడాదిన్నర లో ఎడ్యూకేషన్ హబ్ పనులు పూర్తి అవుతాయని తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు చదువు కోసం కొడంగల్‌కు వచ్చేలా చేస్తున్నాం. కొడంగల్ కార్యకర్తల ఆశీర్వాధంతో ముఖ్యమంత్రి పదవి వచ్చింది.దేశానికి ఆదర్శంగా కొడంగల్ ను తీర్చిదిద్దుకోవాలన్నారు.2300 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్ ను లగచర్ల దగ్గర ఏర్పాటు చేసుకుంటున్నాం. ఎయిర్ పోర్టు నుంచి కొడంగల్‌కు పెద్ద రోడ్డు నిర్మిస్తున్నాం. రాజకీయాలకు అతీతంగా కలిసికట్టుగా పని చేయాలని కోరారు.చిన్న చిన్న సమస్యలను పక్కన పెట్టాలి. దౌల్తాబాద్‌లో వెంకటేశ్వర స్వామి, కోస్గిలో వేణుగోపాల స్వామి దేవాలయం నిర్మించుకుంటున్నాం. దేశంలోని గొప్ప పరిశ్రమలు కొడంగల్‌కు వస్తున్నాయని అన్నారు.2009 లో మీరు నాటిన మొక్క ఇప్పుడు చెట్టుగా మారింది.. చెట్టు ను మీరు కాపాడుకోవాలి. 2027 డిసెంబర్ లోగా కొడంగల్ లోని అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేయాల్సిందే. సర్పంచ్‌లు ఏ పార్టీ నుంచి గెలిచినా గ్రామాల్లో మాత్రం పనులు చేసుకో వాలి. కొడంగల్ ను బంగారు తునకగా చేసుకుందాం అన్నారు.

## శంషాబాద్ పీఎస్ పరిధిలో మహిళ అదృశ్యం

**శంషాబాద్, మే 8 (జనంసాక్షి):** శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళ అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. తొండుపల్లి గ్రామానికి చెందిన తుప్పర జంగమ్మ తన కుమార్తె మౌనిక అలియాస్ లక్ష్మి (29) కనిపించడం లేదని శంషాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మౌనికకు పది సంవత్సరాల క్రితం పాలమాకుల గ్రామానికి చెందిన సురేష్‌తో వివాహం జరిగింది. వీరికి పిల్లలు ఉన్నారు. అయితే కుటుంబ కలహాల కారణంగా గత ఏడాది నుంచి మౌనిక తన పిల్లలతో కలిసి తల్లి వద్ద తొండుపల్లిలో నివసిస్తోంది.ఇటీవల మౌనిక తన తల్లితో గొడవపడి సుమారు పది రోజుల క్రితం భర్త వద్దకు పాలమాకులకు వెళ్లినట్లు తెలిసింది. ఈ నెల 7వ తేదీ రాత్రి మౌనిక ఫోన్‌లో ఎవరితో మాట్లాడుతున్నావని భర్త సురేష్ మందలించినట్లు సమాచారం. అనంతరం 8వ తేదీ తెల్లవారుజామున సుమారు 4:30 గంటలకు నిద్రలేచి చూసేసరికి మౌనిక ఇంట్లో కనిపించలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె కోసం బంధువుల వద్ద, పరిసర ప్రాంతాల్లో గాలించినప్పటికీ ఆచూకీ లభించకపోవడంతో తల్లి పోలీసులను ఆశ్రయించారు.

## స్వీయ జన గణన,ను సద్వినియోగం చేసుకోండి

**తలకొండపల్లి తహసిల్దార్ కే.రమేష్**



**తలకొండపల్లి మే08(జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం తొలిసారిగా స్వీయ గణన(సెల్ఫ్ ఎన్యుమరేషన్) అనే డిజిటల్ విధానాన్ని తీసుకువచ్చిందని,ఈ నెల 10 తారీకు వరకు ఉన్న అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తాహసిల్దార్ కే.రమేష్ పేర్కొన్నారు. తలకొండపల్లి మండల కేంద్రంలో శుక్రవారం రెవెన్యూ అధికారులతో కలిసి తహసిల్దార్ ఆధ్వర్యంలో స్వీయ గణనపై ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజల సౌకర్యార్థం ప్రవేశపెట్టిన స్వీయ జన గణన విధానాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అధికారులు ఇంటికి వచ్చేవరకు వేచి ఉండకుండా,పౌరులు https://se.census.gov.in పోర్టల్ లో తమ కుటుంబ సభ్యుల వివరాలను మొబైల్ లేదా కంప్యూటర్ ద్వారా ఆన్ లైన్,లో నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ సంతోష్ నాయక్, రెవెన్యూ ఇన్ స్పెక్టర్, కార్యాలయ సిబ్బంది, జిపిఓలు, తదితరులు పాల్గొన్నారు.

## హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళ అదృశ్యం



**హయత్ నగర్, మే 8 (జనం సాక్షి) :** ఫిర్యాదుదారుడు బట్టపోతు సాయి కిరణ్, తన భార్య అమల వయస్సు 31 సం. రాలు కనిపించకుండా పోయినట్లు ఫిర్యాదు చేశారు. అమలతో సుమారు రెండు నెలల క్రితం వివాహం జరిగిందని, తేదీ 07.05.2026 న ఉదయం భార్యాభర్తల మధ్య స్వల్ప గొడవ జరగడంతో, ఫిర్యాదుదారుడు తన భార్యను హయత్‌నగర్‌లోని టీ-నగర్ కాలనీలో నివసిస్తున్న తన అన్న సురేష్ ఇంటికి తీసుకెళ్లినాడు. అక్కడ మాట్లాడుకుంటున్న సమయంలో అమల కోపంతో ఇంటి నుండి బయటకు వెళ్లిపోయింది. కొద్దిసేపటికి తిరిగి వస్తారని భావించినప్పటికీ, ఆమె తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతికారు, ఆమె ఆచూకీ లభించలేదు. ఆమె గ్రే రంగు చీర, బ్లౌజ్ ధరించిందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, మహిళ ఆచూకీ తెలిసిన వారు హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పోలీసులకు సమాచారం అందించాలని, ఎస్ హెచ్ ఓ నాగరాజు గౌడ్ తెలిపారు.

## చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం

- **సిద్ధార్థ యాదవ్ జన్మదినం సందర్భంగా రాగి అంబలి పంపిణీ**
- **వేసవి కాలంలో రాగి అంబలి,తో ఆరోగ్యం సుభిక్షం**




**తలకొండపల్లి మే 08(జనంసాక్షి):** వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి తన సొంత నిధులతో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ అన్నారు.తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని ప్రధాన రహదారిపై తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఏర్పాటు చేసిన వెల్జాల్ చలివేంద్రం దగ్గర కటికల సాయికిరణ్ యాదవ్ కుమారుడు సిద్ధార్థ్ యాదవ్ జన్మదినం సందర్భంగా రాగి అంబలి,అరటి పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేసిన రాఘవేందర్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మంచి మనసుతో పదిమందికి సహాయం చేసే మనసు ఉండడం అభినందనీయం అన్నారు.ప్రతిరోజు ఎస్.బి.ఐ బ్యాంకు దగ్గరికి వచ్చిన ప్రజలు చల్లటి నీరు, మజ్జిగా, అంబలి తాగి వారి దాహార్తిని తీరుస్తున్నారని పేర్కొన్నారు.గ్రామంలో ప్రజా అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గోదా ఆంజనేయులు, యాదవ్, అబిలాష్ గౌడ్,రాఘవేంద్రర్ గౌడ్,విజయ్ యాదవ్, షఫీ, లింగం, తదితరులు పాల్గొన్నారు.

## జేబీఐఈటీలో ఘనంగా ప్లేస్‌మెంట్ డే-2026 వేడుక

- **95 శాతం ప్లేస్‌మెంట్లు.. 900కి పైగా జాబ్ ఆఫర్లు**
- **740 మందికి పైగా విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు**
- **అత్యధిక ప్యాకేజ్ రూ.15 లక్షలు**
- **40 కంపెనీలు ఎంపిక.. సగటు ప్యాకేజ్ రూ.5 లక్షలు**

**మొయినాబాద్, మే 08 (జనంసాక్షి):** జేబీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (జేబీఐఈటీ) మరియు భాస్కర్ ఇంజినీరింగ్ కాలేజీల సంయుక్త ఆధ్వర్యంలో 'ప్లేస్‌మెంట్ డే--2026' కార్యక్రమం హైదరాబాద్‌లోని జేబీఐఈటీ క్యాంపస్‌లోని ఎంఎన్ఆర్ ఓపెన్ ఎయిర్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. 2026 బ్యాచ్ విద్యార్థులు సాధించిన అసాధారణ ప్లేస్‌మెంట్ విజయాలను గౌరవించడం కోసం ఈ వేడుకను ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 740 మందికి పైగా విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు పొందగా, మొత్తం 900కి పైగా జాబ్ ఆఫర్లు వచ్చినట్టు నిర్వాహకులు వెల్లడించారు. 40 ప్రముఖ కంపెనీలు క్యాంపస్ రిక్రూట్‌మెంట్‌లో పాల్గొన్నాయి. అత్యధిక ప్యాకేజ్ రూ.15 లక్షలు (రాకెట్‌జీనీ), సగటు ప్యాకేజ్ రూ.5 లక్షలుగా నమోదయ్యాయి. 95 శాతం ప్లేస్‌మెంట్ శాతం సాధించడం సంస్థకు గర్వకారణమని తెలిపారు. 2022 నుంచి 2026 వరకు జేబీఐఈటీలో 3750కి పైగా ప్లేస్‌మెంట్లు నమోదు కావడం విశేషం.

అమెజాన్, టీసీఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్, కియా ఇండియా, ఫాక్స్ కాన్, బోష్, కాగ్నిజెంట్, బ్రాడ్‌రిడ్జ్, విర్టూసా వంటి ప్రముఖ బహుళజాతి సంస్థలు విద్యార్థులను ఎంపిక చేశాయి.

టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) అకాడెమిక్ అలయన్సెస్ ఏపీ ఌ తెలంగాణ రీజన్ హెడ్ రిచర్డ్ కింగ్ ఛత్రగడ్డ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ చేవెళ్ల జోన్ డీసీపీ యోగేష్ గౌతమ్ ప్రత్యేక అతిథిగా, బ్రాడ్‌రిడ్జ్ అసోసియేట్ మేనేజర్ గడవిల్లి బాబ్జీ, విర్టూసా ఇండియా క్యాంపస్ లీడ్ అభిషేక్ దోయిజోడే, బోష్ గ్లోబల్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ శశికళ రెడ్డి, కాగ్నిజెంట్ క్యాంపస్ రిలేషన్‌షిప్ పార్ట్‌నర్ ప్రవీణ్ డీజీ గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. జేబీఈఎస్ కార్యదర్శి జె.వి. కృష్ణారావు మాట్లాడుతూ, నాణ్యమైన విద్యతో పాటు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని, ఈ సంవత్సరం సాధించిన 95 శాతం ప్లేస్‌మెంట్లు సంస్థ ప్రతిష్టను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాయని అన్నారు. ముఖ్య అతిథి రిచర్డ్ కింగ్ ఛత్రగడ్డ మాట్లాడుతూ, డిగ్రీ మొదటి అవకాశం మాత్రమేనని, వ్యక్తిత్వం, క్రమశిక్షణ, కమ్యూనికేషన్ నైపుణ్యాలే విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయిస్తాయని సూచించారు. డీసీపీ యోగేష్ గౌతమ్ నిజాయితీ, నిరంతర కృషి, ఒత్తిడిలో ప్రశాంతత విజయానికి కీలకమని విద్యార్థులకు సలహా ఇచ్చారు.

గౌరవ అతిథులు గడవిల్లి బాబ్జీ, అభిషేక్ దోయిజోడే, శశికళ రెడ్డి, ప్రవీణ్ డీజీలు విద్యార్థులు నిరంతర అభ్యాసం, ఆవిష్కరణల వైపు అడుగులు వేయాలని సూచించారు. జేబీఐఈటీ ప్రిన్సిపల్ డా. పి.సి. కృష్ణమాచారి స్వాగతం పలికారు. జేబీ గ్రూప్ డైరెక్టర్ ప్రొఫెసర్ చి. సంజయ్, వివిధ కాలేజీల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, ప్లేస్‌మెంట్ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.